## క్లుప్తంగా

### కరాటేతో ఆత్మరక్షణ



రాయపర్తి : కరాటే ఆత్మరక్షణకు తోడ్పడుతుందని విద్యార్థినులు కరాటేపై పట్టుసాధించాలని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో..బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని తిర్మలాయపల్లి ప్రభుత్వ పాఠశాలలో కరాటే శిక్షణను ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాట్రపల్లి, మైలారం, కొండాపురం గ్రామాల్లో కరాటే శిక్షణను ప్రారంభించినట్లు కరాటే మాస్టర్ చిన్నాల కుమారస్వామి తెలిపారు. మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టు రమాదేవి, సర్పంచ్ అనంతప్రసాద్, నవీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### చికిత్స పొందుతున్న మాజీ సర్పంచ్ మృతి


సాంబయ్య (ఫైల్)

నెక్కొండ : మండలంలోని బంజరుపల్లికి చెందిన మాజీ సర్పంచ్ మంద సాంబయ్య(66) ఎంజీఎంలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్సై జానీపాషా తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు... ఇటీవల ఫిట్స్ రావడంతో కిందపడగా కాలు విరిగింది. అలాగే మానసిక ఇబ్బందులు తాళలేక జీవితంపై విరక్తి చెంది ఆందోళనకు గురయ్యాడు. దీంతో మంగళవారం ఇంట్లో గడ్డి మందు తాగి పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. అక్కడ సాంబయ్య ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందాడని ఎస్సై పేర్కొన్నారు. మృతుడి భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

**సాంబయ్య మృతి పార్టీకి తీరని లోటు**

బంజరుపల్లి మాజీ సర్పంచ్ సాంబయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మృతదేహానికి ఎమ్మెల్యే దొంతి నివాళులర్పించారు. టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బక్కి అశోక్, నాయకులు ఎర్ర రాజు, జనగాం వెంకన్న, స్వామితోపాటు తదితరులు పాల్గొన్నారు.

### గద్దర్‌కు నివాళి



నర్సంపేట : ప్రజా గాయకుడు గద్దర్ జయంతిని పట్టణంలో బుధవారం టీజేఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు టీజేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గుంటి రాంచందర్, జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్ గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్‌తో పాటు ప్రజల్లో ఉద్యమ వ్యాప్తికి గద్దర్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. బొనగాని రవీందర్, సాంబరాతి మల్లేషం, కళ్యాణ్, సుభాష్, కిశోర్, అశోక్, జావేద్, సర్వేశం, ప్రభాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి పెద్దపీట

● నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి


నర్సంపేట రూరల్: లక్నెపల్లి జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తదితరులు

నర్సంపేట రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.మండలంలోని లక్నెపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, సర్పంచ్ గోడిశాల రాంబాబుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సంక్షేమ పథకాలు దరిచేరుతాయన్నారు. పేదల అవసరాలు తీర్చేందుకు ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించామని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. అనంతరం లక్నెపల్లిలో రూ.5లక్షలతో బుడగజంగాల కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. లక్నెపల్లి గ్రామపంచాయతీలో సిబ్బంది తక్కువగా ఉన్నారని, వారి సంఖ్యను పెంచాలని కోరుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి బీజేపీ నేత రఫీ వినతపత్రం అందించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మోతె కళావతి, ఎంపీఓ సునీల్‌కుమార్ రాజ్, ఏఈలు శ్రీనివాస్, రజనీకాంత్, ఉపసర్పంచ్ సంతోష్, వార్డు సభ్యులు కత్తి కిరణ్, పంచాయతీ కార్యదర్శి అనిత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**మౌలిక సదుపాయాల కల్పనకు కృషి: దొంతి**

నెక్కొండ : మండలంలోని పత్తిపాక ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధి నిధులు రూ.5లక్షల వ్యయంతో పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ లావుడ్యా సరిత, ఉప సర్పంచ్ బోడ సురేష్. పాలక మండలిని దొంతి సన్మానించారు. గిరిజన మహిళ సర్పంచ్‌గా సరిత గ్రామాభివృద్ధి పాటుపడ్డారని మాధవరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, ఎంపీటీసీ బండారుపల్లి వినయకుమారి, ఉప సర్పంచ్ బోడ సురేష్, కార్యదర్శి ఒంటేరు రాకేష్, నాయకులు కేవీ సుబ్బారెడ్డి, కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, లావుడ్యా తిరుమల్ చౌహాన్, బండారుపల్లి శ్రీనివాస్‌రావు, రాచకొండ రఘు, బానోత్ గోపి, తదితరులు పాల్గొన్నారు.

**రక్తదానం.. ప్రాణదానం**

ఖానాపురం : రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతగా నిలవాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని బుధరావుపేటలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తలసేమియాతో బాధపడుతున్న అనాథ చిన్నారుల కోసం బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల బారిన పడి అనేక మందికి రక్తం సకాలంలో అందక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. సమాజంలోని యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌రావు, ఎంపీటీసీ బిక్కి లింగమ్మ, మురళి, యూత్ కాంగ్రెస్ నాయకుడు మోడెం ఎల్లగౌడ్, చెడిపాక ఉపేందర్, మురహరి, లాలుసాహెబ్ పాల్గొన్నారు.


పర్వతగిరి: కల్లెడలో..

**నూతన జీపీ భవనం ప్రారంభం**

పర్వతగిరి : మండలంలోని కల్లెడ గ్రామంలో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని బుధవారం వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, సర్పంచ్ శోభాపరమేశ్వర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ సభలో సర్పంచ్, వార్డు సభ్యులను వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి పాలక వర్గం చేసిన సేవలను కొనియాడారు.

# రూ.లక్షతో పాటు తులం బంగారం

● పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి


కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ప్రకాశ్‌రెడ్డి

సంగెం : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు కల్యాణలక్ష్మి పథకంలో రూ.లక్షతో పాటు తులం బంగారం ఇవ్వడానికి కసరత్తు చేస్తోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 34 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీలకతీతంగా కల్యాణలక్ష్మి అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం రూ.7లక్షల కోట్ల అప్పులు చేసి పుట్టబోయే బిడ్డపై రూ.2లక్షల రుణభారం మోపిందని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో ప్రారంభించి దశలవారీగా అమలు చేస్తామన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించడానికి అవసరమైన బడ్జెట్ రూపకల్పనలో ప్రభుత్వం ఉందన్నారు. ప్రతి పక్షం ఎన్ని కుట్రలు, శాపనార్థాలు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లు పాలన అందిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ రవికుమార్, ఎంపీటీసీలు సంపత్‌రెడ్డి, మల్లయ్య, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ కొమురయ్య పాల్గొన్నారు.

# 'పదవి పోయింది.. బిల్లులు ఇప్పించండి'


ఖానాపురం: సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

ఖానాపురం : మండలంలోని సర్పంచ్‌ల పదవీకాలం నేటి(గురువారం)తో ముగియనుంది. దీంతో మండలంలోని 20గ్రామాల సర్పంచ్‌లకు ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని బుధవారం ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, ఎంపీడీఓ సుమనవాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు ఒక్కొక్కరు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. స్పెషల్ ఆఫీసర్లు వస్తున్నారని, తమ పదవీకాలం ముగిసిపోయిందని అధికారులతో తమకు బిల్లులు ఇప్పించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రకాశ్‌రావు మాట్లాడుతూ స్పెషల్ ఆఫీసర్ల కంటే సర్పంచ్‌ల కాలాన్ని పొడిగించాలని ప్రభుత్వానికి ఉన్నతాధికారుల ద్వారా తీర్మానాలు పంపిద్దామని తెలిపారు. జెడ్పీటీసీ బత్తిని స్వప్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, వైస్ ఎంపీపీ ఉమారాణి, ఎంపీఓ రవి, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏపీఓ సునీత, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

**సర్పంచ్‌ల సేవలు అభినందనీయం**

నల్లబెల్లి : గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో నల్లబెల్లి పంచాయతీలో బుధవారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం సర్పంచ్ నానబోయిన రాజారాం, ఉప సర్పంచ్ దాసరి లతతో పాటు వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎంపీడీఓ విజయ్ కుమార్ ,ఎంపీటీసీ జన్ను జయరాజు, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్, గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా, నాగెల్లి శ్రీనివాస్, నాయకులు సమ్మయ్య, రమేష్, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.


నల్లబెల్లి : సర్పంచ్‌ను సన్మానిస్తున్న ఎంపీడీఓ

**కొండాపురం సర్పంచ్‌కు సన్మానం**

రాయపర్తి : మండలంలోని కొండాపురం సర్పంచ్ కోదాటి దయాకర్‌రావును బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు.

**గీసుకొండలో..**

గీసుకొండ : సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో బుధవారం మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్పంచ్‌ల ఆత్మీయ వీడ్కోల సమావేశానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి హాజరయ్యారు.అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లను సన్మానించి, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వీరేశం, తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీపీ సౌజన్య, సెక్రటరీ స్వప్న, ఎంపీటీసీ వీరారావు, ఎంఆర్ఓ పాల్గొన్నారు.

# స్వయం పరిపాలన దినోత్సవం



సంగెం: స్వయం పరిపాలనలో పాల్గొన్న విద్యార్థులు నర్సంపేట: ఉపాధ్యాయులతో విద్యార్థులు

సంగెం : మండలంలోని కాపులకనిపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా గురుతరమైన బాధ్యతలు చేపట్టారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా అభినయించి బోధనలో ప్రతిభ కనబరిచారు. ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు కమల, రాజన్న, వెంకటేశ్వర్లు, పద్మజ, స్వప్నకుమారి, కరుణకుమారి, ఖాజా, అశోక్, మన్సూర్ విద్యార్థులు పాల్గొన్నారు.

**మదర్స్ ల్యాండ్ హైస్కూల్‌లో..**

నర్సంపేట : నర్సంపేటలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్లో బుధవారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. ఆర్‌జేడీగా సాయిరాజేష్, డీఈఓగా ఎం.విష్ణువర్ధన్, డిప్యూటీ డీఈఓగా పి.లాస్యప్రియ, ఎంఈఓగా ఎల్.కార్తీక్, కరస్పాండెంట్‌గా ఎ.శ్రీనాథ్, ప్రిన్సిపాల్‌గా సీహెచ్.వైష్ణ, వైస్ ప్రిన్సిపాల్‌గా బి.రాజేష్ వ్యవహరించారు.

# షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

దుగ్గొండి : ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమై ఆస్తినష్టం జరిగిన సంఘటన మండలంలోని తిమ్మంపేట గ్రామంలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన నల్లగొండ నర్సయ్య ఇంట్లో నిద్రిస్తుండగా ప్రమాదవశాత్తు షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు లేచాయి. గమనించిన ఇరుగుపొరుగు వారు నర్సయ్యను బయటికి తీసుకువచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు వచ్చి మంటలు ఆర్పివేశారు. రూ.20 వేల నగదు, వస్తువులు కాలిపోయాయని, తనకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని బాధిత వృద్ధుడు నర్సయ్య కోరుతున్నాడు.

# గ్రామాలకు ప్రత్యేకాధికారుల నియామకం

చెన్నారావుపేట : సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో మండలంలోని 31 గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను కలెక్టర్, డీపీఓ ఆదేశాల మేరకు నియమించినట్లు ఎంపీడీఓ భారతి తెలిపారు. ఈ మేరకు వారి వివరాలను బుధవారం వెల్లడించారు. పదహారుచింతల్ తండాకు కోడి మంజుల, అక్కల్‌చెడకు డాక్టర్ మంజీలాల్, అమీనాబాద్‌కు మల్లారెడ్డి, అమృతండా-ఎం.సతీష్, బాపునగర్-పి.విద్య, బోడమాణిక్యంతండా-జ్యోతి, బోజేర్వు-కె.రవి, చెన్నారావుపేటకు ఫణికుమార్, చెరువు కొమ్ముతండా-మౌనిక, ధర్మతండా -సమ్మయ్య, గొల్లభామతండా-సంతోష్, గొల్లపల్లి- జి.విద్యశ్రీ, జీడిగడ్డతండా-కె.శోభారాణి, జల్లీ-జోగానంద్, జోజిపేట నారాయణతండా -పి.స్మిత, కాల్ నాయక్‌తండా-డి.స్వామి, కందిగడ్డతండా- సంపత్, ఖాధర్‌పేట-నరేందర్, కోనాపురం-రాధిక, లింగగిరి- మంగ్యానాయక్, లింగాపురం- వినయ్, పాపయ్యపేట-దయాకర్, పాతముగ్దుంపురం -శశికాంత్, పత్తినాయక్‌తండా-ఎం.సురేష్, పుల్లయ్యబోడు తండా- రాధ, శంకరం తండా-అఫ్జద్‌ఖాన్, సూర్యపేటతండా-డి.రాజు, తిమ్మరాయినిపహాడ్-రాజు, తోపనగడ్డతండా-రఘు, ఉప్పరపల్లి-భారతి, ఎల్లాయగూడేనికి శ్రావణ్‌ను ప్రత్యేకాధికారులుగా నియమించారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి


పర్వతగిరి: విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న టీచర్లు



నెక్కొండ: మాట్లాడుతున్న రత్నమాల


రాయపర్తి: కొత్తూరు ప్రభుత్వ పాఠశాలలో..

ఖానాపురం : పదోతరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల నోడల్ ఆఫీసర్ చరణ్‌సింగ్ అన్నారు. ఈ మేరకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులో రాణించాలన్నారు.

**చక్కని రాతతో మంచి మార్కులు..**

దుగ్గొండి : పరీక్షల్లో చక్కని రాతతో మంచి మార్కులు వస్తాయని డీఈఓ వాసంతి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షలపై టెస్ట్ విద్యార్థులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. జీసీడీఓ ఫ్లోరెన్స్, ఎంఈఓ చదువుల సత్యనారాయణ, హెచ్‌ఎంలు వెంకటేశ్వర్లు, రామస్వామి, ఆర్పీలు పాల్గొన్నారు.

**ప్రణాళికతో చదవాలి**

పర్వతగిరి : విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పర్వతగిరి కాంప్లెక్స్ పరిధిలో పదోతరగతి చదువుతున్న 160మంది విద్యార్థులకు బుధవారం పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత పై విషయ నిపుణులచే శిక్షణ నిర్వహించారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం బి.రమేష్, సీఆర్పీలు పాల్గొన్నారు.

**10/10 జీపీఏ సాధించాలి**

చెన్నారావుపేట : పదోతరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు 10/10 జీపీఏ సాధించాలని మండల నోడల్ ఆఫీసర్ బైరి సరళ, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ మజ్జి బాలకృష్ణ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని హైస్కూల్‌లో కాంప్లెక్స్ పరిధిలోని పదో తరగతి విద్యార్థులకు సబ్జెక్ట్ నిపుణులతో ఓరియంటేషన్ తరగతులను బుధవారం నిర్వహించారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం పాపమ్మ, ప్రభాకర్‌రావు, పోలెపల్లి రవి, అనుపమ, లింగమూర్తి, రెహమాన్, జగన్‌మోహన్, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్‌రావు, రవీందర్, వేముల కిషోర్, శ్రీనివాస్‌రెడ్డి, ఉమాదేవి, నిర్మలాదేవి, కుమారస్వామి, తేజస్విని, సీఆర్పీలు సంపత్, స్వామి ఉన్నారు.

**'పది'లో ఉత్తమ ఫలితాలను సాధించాలి**

రాయపర్తి : ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కష్టపడి కాకుండా విద్యార్థులు ఇష్టపడి చదవాలని ఎంఈఓ నోముల రంగయ్య, నోడల్ ఆఫీసర్ సుజన్ తేజ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొత్తూరు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఇందులో భాగంగా కొత్తూరు, పెర్కవేడు, కొండాపురం, ఊకల్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వీవీ ఆచార్యులు, అనురాధ, మహేష్, రమేష్, అరవింద్‌కుమార్, అన్నాదేవి, కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**పదో తరగతి అత్యంత కీలకం**

నెక్కొండ : విద్యార్థి దశలో పదోతరగతి అత్యంత కీలకమని ఎంఈఓ రత్నమాల అన్నారు. బుధవారం పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఎదురయ్యే సబ్జెక్టు సంబంధించిన సమస్యలపై విద్యార్థులకు నిపుణులతో అవగాహన కల్పించారు. అన్ని సబ్జెక్టుల నిపుణులతో సందేహాలను నివృత్తి చేసేందుకు మండలంలోని మోడల్ స్కూల్‌లో మూడు రోజుల పాటు సన్నదత కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. సమావేశంలో మండల నోడల్ ఆఫీసర్ రవికుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రణయ్‌కుమార్, నిపుణులు వీవీ రమణ, కిశోర్, వినయ్‌కుమార్, జోగయ్య, సునీల్‌కుమార్, రమేష్, సీఆర్పీలు రమేష్, శ్రీనివాస్, చారి, లావణ్య, సుమలత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**'పది' పరీక్షలకు సన్నద్ధం చేయాలి**

నల్లబెల్లి : పదోతరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఎంఈఓ చదువుల సత్యనారాయణ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ మేరకు నల్లబెల్లి హైస్కూల్‌లో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.మండల నోడల్ అధికారి ఎం.శ్రీనివాసరావు, నల్లబెల్లి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసంత, విషయ నిపుణులు కిషన్, అనిల్, మోహన్‌లాల్, రమేష్, అనంతగిరి, రాజు ఆయా సబ్జెక్టుల్లో నల్లబెల్లి, శనిగరం హైస్కూల్‌లతో పాటు నల్లబెల్లి కేజీబీవీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.


ఖానాపురం: మాట్లాడుతున్న చరణ్‌సింగ్


చెన్నారావుపేట: మాట్లాడుతున్న బాలకృష్ణ


నల్లబెల్లి: మాట్లాడుతున్న ఎంఈఓ సత్యనారాయణ

## సంక్షిప్త సమాచారం

**బోరుబావి ఏర్పాటు**

నర్సంపేట రూరల్ : ప్రజలకు తాగునీటి కష్టాలు తీర్చాలనే ఉద్దేశంతో బోరుబావి ఏర్పాటు చేశామని జెడ్పీటీసీ కోమాండ్ల జయమ్మ అన్నారు. నర్సంపేట మండలంలోని మాధన్నపేట, ఇటుకాలపల్లి గ్రామాల్లో జెడ్పీ నిధుల నుంచి మంజూరైన బోరుబావి పనులను బుధవారం వారు ప్రారంభించారు.

**నియామకం**

హసన్‌పర్తి : బీఎస్పీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా హసన్‌పర్తి మండలం పెంబర్తి గ్రామానికి చెందిన చాతళ్ల వేణుగోపాల్‌ను నియమించారు. ఈమేరకు బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్‌సుందర్ బుధవారం ప్రకటించారు.

**స్థలం ఆక్రమణపై చర్య తీసుకోవాలి**



నర్సంపేట : నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలం ఆక్రమణకు గురి కాకుండా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐ(యూ) సీనియర్ నాయకుడు నాగెల్లి కొమురయ్య, రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగాల రాగసుధ, జిల్లా కమిటీ సభ్యులు కొత్తకొండ రాజమౌళి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కౌట్టి సదానందం, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని బుధవారం సందర్శించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీఓ కార్యాలయ అధికారికి అందజేశారు.

**శిఖం భూమి ఆక్రమించిన వారిపై..**

సంగెం : మండలంలోని కొత్తగూడెం గ్రామంలోని చంద్రుకుంట చెరువు శిఖం భూమిని ఆక్రమించుకుని వ్యవసాయం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన ఓర్సు సమ్మయ్య, వీరస్వామి, రామస్వామి, బొంత పెద్ద కొమురయ్య, జంపయ్య, రవి తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.

**గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలి**

దుగ్గొండి : బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న నిర్వహించనున్న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి బాబు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో కార్మిక, కర్షక మండల సదస్సు బోళ్ల కొమురయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. నాయకులు పుచ్చకాయల నర్సింహారెడ్డి, కృష్ణారెడ్డి, చల్ల నర్సింహారెడ్డి, ఓదేలు, రమేష్, నర్సింహస్వామి, ఐలోని పాల్గొన్నారు.

**సన్మానం**

నర్సంపేట : నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వర్తిస్తున్న అధ్యాపకుడు వెంకటయ్య విద్యార్థులకు పరీక్ష ఫీజులు, మెటీరియల్ అందజేశాడు. కాగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా వెంకటయ్య సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏబీఎస్‌ఎఫ్, ఏఐఎఫ్‌డీఎస్, ఎంఎస్‌ఎఫ్ సంఘాల నాయకులు బొట్ల నరేష్, జన్ను రమేష్, చింత సిద్దు వెంకటయ్యను శాలువాతో సత్కరించారు.

**పార్టీ నుంచి సస్పెన్షన్**

నర్సంపేట : కాంగ్రెస్ పార్టీ నర్సంపేట పట్టణ కార్యదర్శి గౌరై నవీన్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ గౌరై నవీన్ కొద్ది రోజులుగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున సస్పెండ్ చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీకి నవీన్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు.

**బహిష్కరణ ఎత్తివేత**

చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన బొంత శ్రీనుపై ఉన్న బహిష్కరణను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఎత్తివేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**క్యాలెండర్ ఆవిష్కరణ**

నర్సంపేట రూరల్ : నర్సంపేట పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏబీఎస్‌ఎఫ్ క్యాలెండర్‌ను నర్సంపేట టౌన్ సీఐ సుంకరి రవికుమార్, ఎస్సై రవి బుధవారం ఆవిష్కరించారు. ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, నాయకులు రాకేష్, గణేష్, ప్రశాంత్, వినయ్, రాజు, రఘు, తదితరులు పాల్గొన్నారు.

**గంగమ్మ, పెద్దమ్మకు బోనాలు**

పర్వతగిరి : మండల కేంద్రంలోని గంగమ్మ, పెద్దమ్మ తల్లి 12వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో వెళ్లి గంగమ్మ, పెద్దమ్మ తల్లి వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఎమ్మెల్సీ పదవిని అడ్డుకోవడం సరికాదు**

వర్ధన్నపేట /రాయపర్తి : తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు కోదండరామ్‌కు ఎమ్మెల్సీ పదవీ రావడాన్ని వ్యతిరేకించడం సరికాదని టీజేఎస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూక్య దర్గయ్య నాయక్, తెలంగాణ జన సమితి జిల్లా నాయకుడు ఎలిశాల రాజేష్ విమర్శించారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ నాయకులే స్టే తీసుకువచ్చి ఎమ్మెల్సీ పదవి రాకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు.


**బాధిత కుటుంబాలకు పరామర్శ**

పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండ మాజీ ఎంపీటీసీ పల్లెపాటి రామచందర్‌రావు తండ్రి పల్లెపాటి మాధవరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షుడు కుడికాల శ్రీధర్‌తో కలిసి బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

చెన్నారావుపేట : నంబర్‌వన్ కాలనీకి చెందిన జంగిలి ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బీఆర్‌ఎస్ నాయకుడు కంది కృష్ణచైతన్య బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందించారు.

నర్సంపేట : నర్సంపేటకు చెందిన కత్తి తిరుపతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా గొడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ బుధవారం తిరుపతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మోకుదెబ్బరాష్ట్ర, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయం.. విజ్ఞాన నిలయం



రాయపర్తి : గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు అని, గ్రంథాలయాలను వినియోగించుకోవాలని ఎస్ఆర్ఆర్ ఇన్‌ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామంలో సర్పంచ్ గాదె హేమలతారవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. యువత గ్రంథాలయాలను వినియోగించుకొని సమాజంలో ఉన్నతంగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో మైలారం సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి, సంతోష్‌రెడ్డి, ఉపసర్పంచ్ లక్కం సురేష్, ఎంపీటీసీ చిక్కొండ రజితవీరస్వామి, ఎల్కపల్లి రాణిరాజు, భగవాన్, జయపాల్‌రెడ్డి, సంధి అమ్మిదేవేందర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.